క్లుప్తంగా

సిగ్నల్ లైట్ల ఏర్పాటుపై ప్రణాళిక



వేపగుంట జంక్షన్‌లో సిగ్నల్ లైట్లను పరిశీలిస్తున్న ఏడీసీపీ శ్రీనివాసరావు

సింహాచలం: వేపగుంట, పెందుర్తి జంక్షన్‌ను ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాసరావు ఎల్అండ్‌టీ టీమ్‌తో కలిసి పరిశీలించారు. వేపగుంట జంక్షన్‌లో సిగ్నల్‌లైట్లు సరిగ్గా వెలగకపోడంతో ఎల్ అండ్‌టీ సిబ్బందితో వాటిని చక్కదిద్దించారు. అలాగే పెందుర్తి జంక్షన్‌లో కొత్తగా సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసే ప్రణాళికపై చర్చించారు. గతంలో ఇక్కడ ఉన్న సిగ్నల్ లైట్లు పూర్తిగా పాడై పోవడంతో వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్, పెందుర్తి సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

హిందీ భాష అందరూ నేర్వాలి



హిందీ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

పరవాడ: దేశవ్యాప్తంగా ఉన్న హిందీ భాషను నేర్చుకోవడానికి విద్యార్థులు ముందుకు రావాలని పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దేశంలో అధికశాతం ప్రజలు హిందీ భాష మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని వివిధ రూపాల్లో పద్యగేయ, నాట్య, కథ, కవిత, నాటక రూపాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో నిశాంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి, హిందీ ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, రేణుక, భారతి, రామన్‌కౌర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై డీఈవో ఆగ్రహం



పెందుర్తి జిల్లాపరిషత్ హైస్కూల్లో నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న డీఈవో

సింహాచలం: విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన పెందుర్తి మండలం చింతల గ్రహారం జిల్లాపరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులపై డీఈవో చంద్రకళ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. తరగతుల నిర్వహణ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. చదువులో విద్యార్థులు వెనుకబడి ఉండటాన్ని గుర్తించారు. వర్కు బుక్స్, నోట్ బుక్స్ దిద్దకపోవడాన్ని గుర్తించి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చింతల గ్రహారం ప్రాథమిక పాఠశాల, వేపగుంట, పెందుర్తి జిల్లా పరిషత్ హైస్కూళ్లల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు



స్వర్ణపుష్పార్చన నిర్వహిస్తున్న పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం ఏడుగంటల నుంచి స్వర్ణపుష్పార్చనని వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను ఆలయ బేడామండపంలోని వేదికపై వేంజేంపచేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. అష్టోత్తర శతనామావళి పఠిస్తూ 108 స్వర్ణ సంపెంగ పుష్పాలతో స్వామికి అర్చన చేశారు. సూపరింటెండెంట్ సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

టీడీపీ నేతల సమావేశం

సబ్బవరం: స్థానికంగా ఓ కల్యాణమండంలో టీడీపీ నేతల ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

క్రమశిక్షణ గల నాయకుడ్ని కోల్పోయాం

జెడ్పీ వైస్ చైర్మన్ అప్పారావు సంతాప సభలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సబ్బవరం : జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సమావేశమందిరంలో గురువారం ఏర్పాటు చేసిన అప్పారావు సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తుంపాల చిత్రపటానికి ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ పార్టీకి తుంపాల అప్పారావు ఎంతో సేవ చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణగల కార్యకర్తగా అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి విశాఖ జిల్లా



తుంపాల అప్పారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరిషత్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారన్నారు. ఆయన అకాల మృతి బాధకలిగించందన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అప్పారావు సేవలను,ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఎంపీపీ బోకం సూర్యకుమారితో పాటు పలువురు వక్తలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడ కోటాన రాము, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, ఎంపీడీవో రమేష్ నాయుడు, తహసీల్దార్ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బోకం రాము నాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, మోపాడ అప్పారావు, శరగడం రాము, వనం అచ్చెంనాయుడు, మండల లక్ష్మణ, ఉగ్గిన గంగునాయుడు, బోను గంగునాయుడు, బంతికోళ్ల పద్మ, ఐడి బాబు పాల్గొన్నారు.

సంపూర్ణ పౌష్టికాహార కిట్లు అందజేత

పరవాడ: సంపూర్ణ పౌష్టికాహారంతోనే గర్భిణి, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను అన్నారు. తిక్కవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసిన సంపూర్ణ పౌష్టికాహార కిట్లను గురువారం అందజేశారు.

అర్హులందరికీ పెన్షన్లు



వృద్ధుడికి పించన్ అందజేస్తున్న పరవాడ ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు

పరవాడ: రాజకీయాలతో పనిలేకుండా అర్హులైన లబ్ధిదారులకు పింఛను అందజేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు అన్నారు. పరవాడ గ్రామంలో 34 మందికి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైఎస్సార్ పింఛన్లను ఆమె గురువారం లబ్ధిదారులకు సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. పార్టీలు, కులమతాలతో పని లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పింఛన్ అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, కార్యదర్శి అచ్చుతరావు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది



పెన్షన్ అందజేస్తున్న జెడ్పీటీసీ సన్యాసిరాజు

పాల్గొన్నారు.

- తానాంలో గ్రామానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ పెన్షన్ కానుకను జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, జెడ్పీటీసీ సభ్యుడు పైల సన్యాసిరాజు సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- రావాడ గ్రామంలో 21 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పింఛన్లను పరవాడ మండల వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.ఎస్.నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, నాయకులు కావలి రాజు, పల్లా గోవిందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

పరవాడ: జగనన్న ఆరోగ్య సురక్ష శిక్షణ కార్యక్రమం ఈ నెల 30 నుంచి అక్టోబరు 16 వరకు నిర్వహించనున్నట్టు పరవాడ ఎంపీడీవో వి.హేమసుందర్రావు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బంది, కార్యదర్శులు, ఐసీడీఎస్ సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. దీంట్లో భాగంగా ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి.కనకారావు, పరవాడ, వాడచీపురుపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు ఐ.ఆర్.రంజిత్, క్రాంతి కుమార్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్



గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సింహాచలం : అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు. 96వ వార్డు పరిధి 516 సచివాలయంలోని మొండిబంద, మర్రిచెట్లు కాలనీలో గురువారం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. మర్రిచెట్ల కాలనీలో సుమారు రూ.4 కోట్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు దొగ్గ గౌతమ్, కిల్లి అప్పారావు, కన్వీనర్లు గణపతి,శివ, లెక్కల రమేష్, లెక్కల ప్రసాద్, మల్లగుప్తా జీవీఎంసీ అధికారులు,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఫార్మా వ్యర్థాలపై ఆందోళన

పరవాడ : ఫార్మా వ్యర్థాలను కాలువల్లోకి విడుదల చేస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కల్గిస్తున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో తానాం గ్రామ సచివాలయం ఎదుట గ్రామ ప్రజలు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఫార్మా వ్యర్థాలను సీఈపీటీకి పంపకుండా నేరుగా కాలువల్లోకి విడుదల చేయడం వలన భరించలేని దుర్గంధం వెదజల్లుతోందన్నారు. వాటర్ ట్యాంకు సమీపం నుంచి ఫార్మా రసాయనిక వ్యర్థాలు ప్రవహించడం వలన భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఫార్మా రసాయనిక వ్యర్థాలను అరికట్ట



సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న గనిశెట్టి సత్యనారాయణ, గ్రామస్తులు

కపోతే రాంకీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయ ఉద్యోగులకు అందజేశారు. ఆందోళన కార్యక్రమంలో కె.బాబు, శ్రీను, రమేష్, డి.ప్రసాద్, ఎల్.సన్యాసిరావు, కె.నాగేంద్ర, ఇర్.శ్రీను, పైల రామునాయుడు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సింహాచలం : నిర్వహణ పనులు కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. సుజాత్‌నగర్ మెయిన్‌రోడు, ఏ-జోన్, పెట్రోల్ బంక్ ఏరియా, సుజాతనగర్, అలంకార్ గార్డెన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

అధికారులు హాజరుకాకపోతే ఎలా?

సింహాచలం: పెందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఎంపీపీ మధుపాడ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు శాఖల పరిధిలో ఉన్న సమస్యలు, జరిగిన అభివృద్ధి, చేయాల్సిన పనులు తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జెడ్పీటీసీ ఉప్పిలి దేవి, వైస్ ఎంపీపీ దాడి వరలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, ఎంపీడీవో వసంత, గొరపల్లి సర్పంచ్ గొరపల్లి శ్రీను, ఉగ్గిన గోవింద్, లావణ్య, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

- రెవెన్యూ అధికారులు సమావేశానికి హాజరు కావడంలేదని, గ్రామాల్లో అనేక రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని పలువురు సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు సరిగ్గా అందడం లేదని, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా సరిగ్గా అందటం లేదని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పోలీస్‌శాఖ, పరిశ్రమలశాఖ, గనుల శాఖ నుంచి నుంచి కూడా అధికారులు సమావేశానికి హాజరుకావడం లేదని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి

హాజరుకాని అధికారులను మెమోలు ఇస్తామని ఎంపీపీ తెలిపారు.

- నాడు-నేడు 60 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తికావాల్సి ఉందని ఎంఈవో సువర్ణ తెలిపారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నెలాఖరు నుంచి హెల్త్ సర్వే ప్రారంభమవుతుందని, ప్రతీ ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు గుర్తిస్తామని సీడీపీవో నీలవేణి తెలిపారు. రిజిస్ట్రేషన్‌శాఖ నుంచి స్టాంప్‌డ్యూటీ వాటా రాకపోవడంతో పంచాయతీల అభివృద్ధి కుంటుంబ డుతోందని, దీనిపై కలెక్టర్‌ను కలవాలని సభ్యులంతా తీర్మానించారు. కార్యక్రమంలో ఏఈ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే




మాట్లాడుతున్న అనకాపల్లి డీఈఓ వెంకటలక్ష్మమ్మ

అగనంపూడి: చదువులతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనివ్వాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) సారథ్యంలో పరవాడ మండల స్థాయి క్రీడా పోటీలు ఆమె ప్రారంభించారు. ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని 14 హైస్కూళ్ల నుంచి ఆరువందల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని, పోటీల్లో ఎంపికైన జట్లు ఈనెల 19 నుంచి 21వ తేదీ మధ్యలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. లంకెలపాలెం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారులు దివాకరరావు, గొంతిన సాయి శైలజ మాట్లాడారు. తరువాత బాలురు, బాలికల విభాగాల్లో (అండర్-14,17) ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గం, మండల కన్వీనర్లు లక్ష్మీరాణి, లోవరాజు, పీడీలో సత్యవతి, అన్నాజీరావు, వెంకటరమణ, శ్రీదేవి, దేవి, అమ్మాజీ, శ్రీలక్ష్మి, దేముడుబాబు, జేమ్స్, గౌరీదేవి, ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో కొత్త సీపీ రవిశంకర్

సింహాచలం: వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని గురువారం నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద అర్చకులు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన ఆలయంలోని కప్ప స్తంభానికి మొక్కుకున్నారు.



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్ దంపతులు

ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదాన్ని సూపరింటెండెంట్ సునీల్ ఆయనకు అందజేశారు.